# MUDRAGADA PADMANABHAM

KIRLAMPUDI - 533 431
KAKINADA DISTRICT
ANDHRA PRADESH
Cell : 98480 38888


Date : 23-06-2023

గౌరవనీయులు ప్రముఖ నటులు పవన్‌కళ్యాణ్ గారికి

ముద్రగడ పద్మనాభం నమస్కారములు

నేను ఎప్పుడూ మీ గురించి పత్రికలలో ఒక స్టేట్‌మెంటు కూడా ఇవ్వని నన్ను కాకినాడ ఎమ్.ఎల్.ఎ గారితో పాటు తిట్టడం మీదృష్టిలో తప్పో రైటో మీరే గ్రహించుకోవాలి. కాని నన్ను తిట్టినదానికి నేను సమాధానం వ్రాయడంతో ఎక్కడా లేని కోపంతో మీ అభిమానుల చేత బండ బూతులతో మెస్సేజులు పెట్టిస్తున్నారు. **ఆ మెస్సేజ్‌లకు భయపడిపోయి నేను లొంగుబాటుకు వస్తానని అనుకుంటున్నారేమో అది ఈ జన్మకు జరగదు.** అలా పెట్టించడం వలన మీరు పెద్ద హీరో అనుకుంటున్నారు. సినిమాలో హీరో తప్ప రాజకీయాలలో హీరో కాదన్నది గ్రహించండి.

- **నన్ను మీరు గాని, మీ అభిమానులు గాని తిట్టవలసిన అవసరం ఏమొచ్చింది.**
- **మీ వద్ద నేనేమి నౌకరీ చేయడం లేదే?**
- **నాకు ఏరకంగాను స్వంత అభిప్రాయలు ఉండకూడదా? మీకు తొత్తుగా ఉండాలా? మీకు నాకు సంబంధం ఏమిటి?**
- మీకు డబ్బు ఉంది కాబట్టి మీ అభిమానుల చేత నన్ను తిట్టిస్తారా?
- **నా శరీరంలో చీము, నెత్తురు లేకపోవడం వలన పౌరుషం పూర్తిగా పోయింది నేనొక అనాధను ఒంటరి వాడిని ఏమన్నా పడతాననే గర్వమా?**

నేను ఈ దిగువ రాసిన కొన్ని విషయాలకు సమాధానం మీరు చెప్పాలో వద్దో నిర్ణయం మీకే వదిలిపెడుతున్నాను. ఇంకా చాలా విషయాలు ఈ ఉత్తరంలో వ్రాస్తే మహాభారతం అవుతుందని రాయడం లేదండి.

- 1988లో వంగవీటి రంగాగారిని హత్య చేసిన తరువాత ఎంతో మందిని అమాయకులను జైలులో పెట్టిన సంఘటన.
- ఆ సందర్భములో జైలులో ఉన్న వారిని ఎప్పుడైనా తమరు వెళ్ళి చూసారా?
- జైలులో ఉన్న వారి కుటుంభాలకు ధైర్యం చెప్పడం కోసం ఏ రోజైనా పలకరించడానికి వారి గృహాలకు వెళ్ళారా?
- జైలులో ఉన్న వారికి బెయిల్స్ తేవడం కోసం ఎప్పుడైనా అడ్వకేట్స్‌తో మాట్లాడారా?
- జైలులో ఉన్న వారి మీద టెర్రరిస్టుల కోసం తయారు చేసిన చట్టంలోని కొన్ని సెక్షన్లు వేసి కేసులు పెట్టిన సంగతి తమరెరుగుదురా?
- 1988-89లో 3500 మంది అమాయకుల పై పెట్టిన కేసులు తీసివేయమని ఎప్పుడైనా అప్పటి గౌరవ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి గారిని కలిసి కోరారా?
- 1993-94 లో రావులపాలెంలో అప్పటి ముఖ్యమంత్రి గారి సభలో కాపులను గొడ్డును బాధినట్లుగా బాదిన బాదితులను ఏరోజైనా పలకరించారా?
- 1993-94 ఉద్యమ సందర్భముగా అప్పట్లో పెట్టిన కేసులు అప్పటి ముఖ్యమంత్రి గౌరవ చంద్రబాబునాయుడు గారిని తీసివేయమని అడిగారా?

ము.ప.

MUDRAGADA PADMANABHAM

KIRLAMPUDI - 533 431
Cell : 98480 38888
Date : 23-06-2023



- **ఎవరు కోరకుండానే ఆరోజు కాపులపై పెట్టిన కేసులు గౌరవ చంద్రబాబు నాయుడు గారు తీసేసిన సంగతి మీకు తెలుసా?**
- 2016 తుని సభ మరియు తరువాత పెట్టిన కేసులలో ఉన్న వారిని ఎప్పుడైనా పలకరించారా?
- అక్రమంగా అన్యాయంగా పెట్టిన కేసులు తీసివేయమని గౌరవ చంద్రబాబునాయుడు గారిని, గౌరవ జగన్మోహనరెడ్డిగారిని ఎప్పుడైనా కోరడం జరిగిందా?
- **గౌరవ కాపు మంత్రుల కోరికపై గౌరవ జగన్మోహనరెడ్డి గారు 2016 నుండి పెట్టిన కేసులు తీసివేసిన సంగతి తెలుసా?**
- నేను వ్రాసిన ఈ సంఘటనలలో ఎవరి పాత్ర ఉందో మీకు గాని, మీ వన్‌మేన్ ఆర్మీకి గాని తెలుసాండి? ఈ కులం కోసం నేనేమీ చేయనట్టు స్వార్ధపరుడను అని కులాన్ని ఉపయోగించుకుంటున్నానని, అమ్మేసానని రకరకాల మాటలు చెప్పడం సినిమా డైలాగులను మరిపించిందండి.
- గోచీ, మొలత్రాడు లేని వారితో తిట్టించడం మగతనం కాదు. దమ్ము, ధైర్యం ఉంటే, మీరు తిట్టండి, గోచీ మొలత్రాడు ఉన్న వారితో సమాధానం చెప్పించగలను. ఒక విషయం పవన్ గారు కాపుల గురించి మాట్లాడే నైతిక హక్కు మీకెక్కడిది. ఏనాడైనా కాపుల గురించి ఆలోచించిన సందర్భం ఉందాండి?
- యువతను భావోద్వేగానికి గురి చేస్తున్నది ఎవరో మీ ప్రసంగాలలోనే తెలుస్తోంది.
- పోనీ ఈ మధ్య డా॥ అంబేద్కర్ కోన సీమ జిల్లా పేరు పెట్టిన సందర్భములో అగ్నిగుండంగా మారిన గొడవలలో ఎంతో మంది అమాయకులపై పెట్టిన కేసులకు బెయిల్ రాని పరిస్థితులలో ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు వారికి అండగా నేను ఉన్నానని **నిత్యం మిమ్మల్నే తరించే వారికోసం** కోనసీమకు తమరు ఎందుకు వెళ్ళలేదు?
- వీరికి బెయిల్ కోసం అడ్వకేట్స్‌తో మాట్లాడి బెయిల్ వచ్చే ఏర్పాటు ఎందుకు చేయలేదు?
- కేవలం తమరి కోసం అందరూ రోడ్డు మీదకు రావాలి? రోడ్డు మీదకు వచ్చిన వారు ఆపదలో ఉన్నపుడు వారికి మీరు చేతనైన సహాయం చేయరా?
- **మీరు నన్ను తిట్టిన తరువాత మాత్రమే స్పందించాను.** చంద్రశేఖరరెడ్డి గారి కుటుంబంతో ఉన్న అనుబంధం ఇప్పటిది కాదు. మీ కోసం వారిని దూరం చేసుకోను.
- ఈ బంధంపై మీ అభిమానుల చేత తిట్టిస్తున్నారు. **"డోంట్ కేర్" నేనేమి మీ బానిసను కాదు...కాదు. మీ మోచేతి క్రింది నీళ్ళు త్రాగడం లేదు, త్రాగను కూడా.**
- గౌరవ తోట త్రిమూర్తులు గారు, ఆమంచి కృష్ణమోహన్ గారు మీ గురించి నాతో సుమారు 3 గంటలు 2019 ఎన్నికల ముందు మాట్లాడిన సందర్భం మీకు తెలిసే ఉంటుంది. మీకోసం అంత తాపత్రయపడిని గౌరవనీయులను అమలాపురం వేదిక నుండి తోట త్రిమూర్తులు గారిని ఓడించమని చెప్పడం కోసం నాకు సమయం చాలా తక్కువగా ఉంది. ఇక్కడి నుండే పిలుపును ఇస్తున్నాను చిత్తుగా ఓడించమని తమరు సెలవిచ్చారు. మీకోసం ఎంతో తాపత్రయపడిన వీరిని ఓడించమనడం అర్ధంకాని ప్రశ్న!

ము. ప

MUDRAGADA PADMANABHAM

KIRLAMPUDI - 533 431
Cell : 98480 38888
Date : 23-06-2023



- సినిమా చరిత్రలో మీ అభిమానులు పడే బాధలు పెట్టే ఖర్చులు మీ దృష్టికి తేవాలనిపించింది.
- సినిమా రిలీజుకి కొన్ని రోజుల ముందు ప్లెక్సీలు పెట్టడం, రిలీజు రోజున స్వీట్లు మరియు బాణసంచా కోసం వేలాది రూపాయలు ఖర్చు పెట్టడం.
- మొదట రెండు మూడు వారాలు చిత్రం హౌస్‌ఫుల్ అవ్వకపోతే అమ్ముడు పోని టిక్కెట్లు మీ అభిమానులు డబ్బులు వేసుకుని ప్రతీ రోజు కొంటూఉంటారు.
- తల్లికో, తండ్రికో ఒక డ్రింక్ పట్టుకురా లేక పలావు తీసుకురా అంటే డబ్బులు లేవని సమాధానం వస్తాయి పై వాటికి విపరీతంగా ఖర్చు చేస్తుంటారు. అలా మీ అభిమానులచేత విపరీతంగా సినిమా రిలీజులకు, పుట్టిన రోజులకు వేలాది రూపాయలు ఖర్చు చేయించడం మీ దృష్టిలో?
- నా శ్రీమతి మంగళసూత్రం తెంపి లంజా రావే అని పోలీసువారు బూటు కాలితో తన్నినప్పుడు, కొడుకుని లాఠీలతో బాదుకుంటూ పోలీసు వారు తీసుకువెళ్ళినప్పుడు, నా కోడలిని లంజా రావే అని తిట్టినప్పుడు మిమ్మల్ని మా మీద సానుభూతి చూపమని అప్పుడు, ఇప్పుడు అడగలేదే? తమరు రాజకీయ యాత్రలో నా పూర్వం ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ప్రారంభించినప్పుడు తమరి కాళ్ళు మొక్కి బాన్‌చన్‌దొర అని చెప్పకపోవడం వల్ల నన్ను కాకినాడ ఎమ్.ఎల్.ఎ గారితో పాటు తిడతారా? తిడితే నేనెందుకు పడాలి?
- నన్ను తిట్టడం అంటూ వస్తే నేను పూర్వం ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ఎమ్.ఎల్.ఎ గా ఎన్నికయ్యాను కాబట్టి అన్నవరంలోనో, కత్తిపూడిలోనో తిట్టాలి.
- కాని కాకినాడ ఎమ్.ఎల్.ఎ గారితో పాటు నన్ను తిట్టాలని ఎందుకు అనుకున్నారో సెలవివ్వాలి.
- అఖరిగా నా బలమైన కోరిక మీ ముందు పెడుతున్నాను. కాకినాడ ఎమ్.ఎల్.ఎ గారు, నేను కోరినట్టుగా కాకినాడ నుండి పోటీ చేయడానికి నిర్ణయం తీసుకోండి. ఏకారణం చేతనైనా తమరు తోక ముడిస్తే పిఠాపురం నుండి పోటీ చేయడానికి తమరు నిర్ణయం తీసుకుని నన్ను మీ మీదకు పోటీ చేయడానికి నాకు సవాలు విసరమని కోరుకుంటున్నానండి. "చెగువేరా" మీకు ఆదర్శం అని చెప్పుకుంటారు, గుండెలనిండా ధైర్యం ఉందని అంటారు కాబట్టి ఏదో ఒక కోరిక తప్పకుండా తీర్చే శక్తి పౌరుషం మీకు ఉన్నాయని నేను భావిస్తాను.

ఎన్నికల బరిలో ఉండాలా లేదా అనుకుంటున్న సమయంలో మీరు, జనసైనికులు తిట్టడం వల్ల ఎక్కడా లేని ఉత్సాహం నాలో వచ్చి యుద్దానికి రెడీ అవ్వాలనే వాతావరణం కల్పించినందుకు చాలా సంతోషం బంతిని ఎంత గట్టిగా కొడితే అంత ఎత్తుకు లేస్తుందనే సంగతి మరువవద్దు.

ముద్రగడ పద్మనాభం
23/6/23